

Free

# జాబిలి - 1

# తెలుగు వాచకం

## ఒకటో తరగతి

(తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

పిల్లలూ!

కింది బొమ్మలు చూడండి. పాఠంలో అవి ఉన్నచోట సూచించిన విధంగా చేయండి.




**వినండి - మాట్లాడండి**

ఆలోచించి మాట్లాడాలి



**చదవండి**

చదవాలి. అర్థం చేసుకోవాలి. చెప్పాలి. రాయాలి.



**రాయండి**

చూసి రాయాలి లేదా సొంతంగా రాయాలి



**సృజనాత్మకత**


బొమ్మలు గీయాలి. రంగులు వేయాలి. వాటి గురించి రాయాలి.



**చదువు - ఆనందించు**

బొమ్మలు చూడాలి. కథను ఊహించాలి. కథను చదవాలి. కథను చెప్పాలి.

# బొమ్మలు చూడండి. కథ చెప్పండి.



తెలంగాణ ప్రభుత్వం

**మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్**

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి

CHILD LINE 1098
NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

SCERT TELANGANA

# జాబిలి - 1

## తెలుగు వాచకం (తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)

## ఒకటో తరగతి

### సంపాదకమండలి

**శ్రీ సువర్ణ వినాయక్,**
కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,**
తెలుగుశాఖ, కాకతీయ
విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,**
విశ్రాంత ప్రధానాచార్యుడు,
ఉపాధ్యాయవిద్యా కళాశాల, వరంగల్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,**
ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి,
ముఖ్యమంత్రి కార్యాలయం,
హైదరాబాద్, తెలంగాణ.

### విషయనిపుణులు

**డా॥ నన్నూరు ఉపేందర్ రెడ్డి,**
విశ్రాంత ఆచార్యుడు, సలహాదారు,
విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ,
హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ ఎమ్. భూపాల్,**
బాలసాహితీవేత్త,
అంబర్ పేట,
హైదరాబాద్, తెలంగాణ.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీ ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2015*
*New Impresson 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# ముందుమాట

ఎన్నో పోరాటాల ఫలితంగా మనం కోరుకున్న తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఆవిర్భవించింది. మన రాష్ట్రంలో మన సంస్కృతితో కూడిన పాఠ్యపుస్తకాల ఆధారంగా మన పిల్లలు నేర్చుకోవాలి. మన సంస్కృతి, మన చరిత్ర, మన వైభవం, మన జీవితం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠాలను నిర్ణయించడానికి కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాన్ని సమీక్షించి తెలంగాణ ముద్ర ఉండేలా వాచకాన్ని రూపొందించారు. తెలంగాణ రాష్ట్రంలో మన పిల్లల కోసం రూపొందిన తొలి వాచకం ఇది.

పిల్లలందరికీ జన్మతః భాషను నేర్చుకునే సామర్థ్యం ఉందని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనలద్వారా నిరూపించారు. తమ పరిసరాలలో అర్థవంతమైన సందర్భోచిత సన్నివేశాలలో పాల్గొనడం ద్వారా తమకున్న సామర్థ్యాన్ని వినియోగించుకుని పిల్లలు అందరూ భాషను అత్యంత సహజంగా, సులువుగా పొందుతున్నారు. ఏ భాషకయినా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. పాఠశాలకు రాకముందే పిల్లలు భాషను ఎంతో సులువుగా గ్రహించి సందర్భోచితంగా వినియోగిస్తున్నారు. బడిలో చేరకముందే, భాషను వినియోగించే సామర్థ్యం కలిగిన పిల్లలు బడిలో చేరిన తర్వాత భాషాభ్యసనంలో ఆశించిన ప్రగతిని కనబరచాలి.

ఆశించిన విధంగా పిల్లలందరూ భాషాభివృద్ధి సాధించాలంటే, ఉపాధ్యాయులు అర్థవంతమైన సన్నివేశాలను కల్పించి సందర్భోచితంగా భాషను నేర్చుకునేలా చేయాలి. దానితోపాటు పిల్లలందరూ పాల్గొనేలా, భయరహితమైన, స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని కల్పించాలి. వివిధ రకాల సన్నివేశాలు, భాషావ్యవహార రూపాలు ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఇందుకు దోహదపడే అంశాలు పాఠ్యపుస్తకాల్లో చోటు చేసుకోవాలి.

జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం – 2005, ఆర్.టి.ఇ. 2009 కూడా ఈ అంశాలనే ప్రస్తావించాయి. వీటి ఆధారంగా రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నూతన తెలుగు వాచకాన్ని రూపొందించారు. ఈ వాచకాలను పదపద్ధతిలో, ఆకర్షణీయ చిత్రాలతో ఆసక్తిని, ఆలోచనలు రేకెత్తించే విధంగా అర్థవంతమైన కృత్యాలతో రూపొందించారు. ప్రతీ పాఠ్యాంశం ఒక సన్నివేశ చిత్రంతో మొదలవుతుంది. దీన్ని అనుసరించి ఒక అభినయ గేయం/ కథ / పాట ఉన్నది. పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడానికి, పదాలు – అక్షరాలు గుర్తించి చదువడానికి, రాయడానికి తగిన అభ్యాసాలు ఉన్నాయి. గేయపంక్తులు పొడిగించడం, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, వంటి సృజనాత్మక కృత్యాలు ఉన్నాయి. వివిధ నేపథ్యాలున్న పిల్లలు స్వేచ్ఛగా తమ భాషలోనే మాట్లాడేలా ప్రోత్సహిస్తూ, తెలుగు భాషపై పట్టు సాధించేలా చూడాలి.

నూతన దిశగా పాఠ్యపుస్తకాలను రూపొందించే క్రమంలో ఇది ఒక తొలి అడుగు. పాఠ్యపుస్తక వినియోగాన్ని గురించి ఉపాధ్యాయులకు సూచనలు కూడా చేర్చాం. వీటిని అమలుపరచాలి. తద్వారా పిల్లలందరూ వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదువడం, అర్థంచేసుకుని సొంతమాటల్లో చెప్పడం, రాయడం, సృజనాత్మకత వంటి భాషాసామర్థ్యాలు సాధించేలా చూడాలి. ఇందుకోసం పాఠ్యపుస్తకంతోపాటు పాఠశాల గ్రంథాలయ పుస్తకాలు, అదనపు పఠనసామగ్రిని కూడా వినియోగించాలి.

పాఠ్య పుస్తక రూపకల్పనకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, గౌరవనీయులు **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు** గారికి, పాఠశాల విద్యాశాఖ మంత్రి **శ్రీ కడియం శ్రీహరి** గారికి, విద్యాశాఖ పూర్వ మంత్రి వర్యులు **శ్రీ జగదీశ్ రెడ్డి** గారికి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి **శ్రీమతి రంజీవ్.ఆర్. ఆచార్య** గారికి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు **శ్రీ టి.చిరంజీవులు** గారికి, ప్రభుత్వ సలహాదారు **డా॥ కె.వి.రమణాచారి** గారికి ప్రత్యేక ధన్యవాదాలు. దీని రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విషయ నిపుణులు, కమిటీ సభ్యులు, చిత్రకారులకు, (డి.టి.పి.) లే–అవుట్ చేసిన వారికి, పాఠ్య ప్రణాళికా విభాగ సభ్యులకు అభినందనలు.

తెలంగాణలో వస్తున్న తొలి వాచకం కాబట్టి విజ్ఞులు, విద్యావేత్తలు తమ సలహాలు సూచనలు ఎస్.సి. ఇ. ఆర్.టి.కి అందజేయవచ్చు. వీటిని పరిశీలించి మలి ముద్రణలో తగిన చర్యలు చేపడుతారు. ఈ వాచకం పిల్లలలో భాషా సామర్థ్యాలను పెంపొందించుటకు తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 31/01/2015 — సంచాలకులు

స్థలం : హైదరాబాద్. — రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



SCERT TELANGANA

## వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

## జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

## ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని సొంతమాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, స్వీయరచన, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి సామర్థ్యాలను సాధించడానికి వీలుగా తెలుగు పాఠ్యపుస్తకాలు రూపొందించారు.
- ఈ పాఠ్యపుస్తకాన్ని 160 పని దినాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. సగటున ఒక పాఠానికి 6 పీరియడ్లు అవసరమైతవి.
- పాఠంలోని చిత్రం గురించి మాట్లాడించడం, అభినయ గేయాన్ని చెప్పడం, అభినయం చేయించడం, దాంట్లోని వాక్యాలు, కీలకపదాన్ని గుర్తింపచేయడం వంటి అంశాలకు 2 పీరియడ్లు వినియోగించుకోవాలి.
- మిగతా 4 పీరియడ్లను వినడం, మాట్లాడటం, ధారాళంగా చదువడం, రాయడం, సృజనాత్మకతకు చెందిన అభ్యాసాలను పిల్లలతో చేయించడానికి వినియోగించుకోవాలి. వీటిలో వినడం – మాట్లాడడానికి 1 పీరియడ్, చదువడానికి 1 పీరియడ్, రాయడానికి 1 పీరియడ్, సృజనాత్మకతకు 1 పీరియడ్‌ను వినియోగించుకోవాలి.
- 1 పీరియడ్ అనగా 90 నిమిషాలు. దీంట్లో మొదటి 45 నిమిషాలు నల్లబల్ల, వర్ణమాల, గుణింతాల చార్టు ఉపయోగించి పిల్లలకు పూర్తి తరగతిలో అవగాహన కల్పించాలి. రెండవ 45 నిమిషాలలో పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు పిల్లలు సొంతంగా రాసేలా చూడాలి. వీటిని సరిదిద్దాలి.
- ప్రతి పాఠం చిత్రంతో కూడిన సన్నివేశంతో, గేయం, కథలతో ప్రారంభమైతుంది.
- పాఠాన్ని ప్రారంభించే ముందు చిత్రం ఆధారంగా పిల్లల చేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.
- ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి. గేయాలు చెప్పడానికి ముందుగానే గేయాన్ని చార్టుమీద లేదా బోర్డు మీద రాయాలి. ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లల చేత పలికించాలి. అభినయంతో పాడేలా అభ్యాసం కల్పించాలి.
- గేయంలోని పాదాలు గుర్తింపచేయాలి. తరువాత పదాలు గుర్తింపచేయాలి. అక్షరాలు గుర్తింపచేయాలి.
- పాఠంలోని కీలక పదంలో ఉన్న అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులలో గుర్తింపజేయాలి.
- పాఠం ద్వారా నేర్చుకొన్న అక్షరాలు, ఇంతకుముందు నేర్చుకొన్న అక్షరాలతో కలిపి పద నిర్మాణం చేయించాలి. పిల్లలతో పద్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాయాలి. వాటిని పిల్లలతో చదివించాలి. రాయించాలి.
- తెలుగు పాఠ్యపుస్తకంతో పాటు తప్పనిసరిగా పిల్లల వద్ద ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతిరోజు పిల్లల చేత పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చెప్పాలి. పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పిల్లలు సొంతంగా బడిలోనే రాసేలా చూడాలి. ఎట్లా రాయాలో నల్లబల్లమీద గీతలుగీసి గీతల మధ్యలో ఉపాధ్యాయులు రాసి చూపాలి.
- ఈ పాఠ్యపుస్తకం పదపద్ధతిలో రూపొందించినందువల్ల దృశ్యంతో కూడిన పదాలకు సంబంధించిన పాఠాలు ఉంటాయి. కాబట్టి వర్ణమాల లేదా గుణింతాలు, ఒత్తులను క్రమంలో పరిచయం చేయలేదు. సందర్భోచితంగా అర్థవంతమైన ప్రక్రియ ద్వారా పరిచయం చేశారు. అయితే చివరకు క్రమాన్ని పరిచయం చేశారు.
- పాఠ్యపుస్తకం ద్వారా వీలైనన్ని ఎక్కువ పదాలు పరిచయం చేయడానికి బదులు నిత్యజీవితంలో వినియోగించే పదాలు ఆధారంగా చదువడం, రాయడం కోసం అభ్యాసాలు ఉన్నవి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదజాల నిర్మాణం చేసేలా, వినియోగించేలా అభ్యాసాలు ఉన్నవి.
- ఒకటో తరగతి పూర్తయ్యేసరికి పిల్లలు సరళపదాలు, గుణింతపదాలు చదువడం, రాయడం చేయగలగాలి. వీటి లక్ష్య సాధనకు ప్రణాళికబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- వాచకం ప్రారంభంలో బొమ్మలతో పాఠాలు ఉన్నవి. ఇవి పిల్లలను బడికి సంసిద్ధపరిచే పాఠాలు అంటే బడివాతావరణానికి అలవాటుపడేలా చేయడానికి, మాట్లాడించడానికి ఉద్దేశించినవి. కాబట్టి పూర్తి తరగతిలో బొమ్మలు చూపి పిల్లలతో మాట్లాడించాలి. బొమ్మల ఆధారంగా ప్రశ్నలడుగుతు పిల్లలతో మాట్లాడించాలి. 14, 15వ పేజీలలోని చిన్నబొమ్మలను అంతకుముందు పాఠాలలో గుర్తింపచేయాలి.
- ఫ్లాష్ కార్డులు, డామినో కార్డులు, బింగోకార్డులు వంటివి ఉపయోగించి చిత్రాలతో పాటు పదాలు గుర్తించేలా అభ్యాసం కల్పించాలి.
- పాఠశాలలకు సరఫరా చేసిన బాలసాహిత్యం, వాన చినుకులు, కథావాచకాలు, కథల కార్డుల వంటి వాటిని అదనపు పఠన సామాగ్రిగా వినియోగించాలి.
- సిలబస్ పూర్తి కావడమంటే పాఠాలు పూర్తి చేయడం మాత్రమే కాదు. పాఠం ఆధారంగా సామర్థ్యాలను సాధించడం కాబట్టి యాంత్రికంగా పాఠాలు పూర్తి చేయడం కన్న సామర్థ్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలి.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**పసుల ప్రతాప్,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా., గిమ్మ, జైనత్, ఆదిలాబాద్.

**బెజ్జారపు వినోద్‌కుమార్,** ఎస్.ఏ.,
జి.ప.ఉ.పా. గాగిల్లాపూర్, బెజ్జంకి, కరీంనగర్.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా. తిరుమలగిరి, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, ఆదిలాబాద్.

**కళాశికం ఉపేందర్ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. పీర్యా తండా, తుర్కపల్లి, నల్లగొండ.

**వేముగంటి మురళీకృష్ణమాచారి,**
భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా. కొల్లూరు, మెదక్.

**పురిమళ్ల సునంద,** ఉపాధ్యాయిని,
ప్రా.ఉ.పా. లక్ష్మీపురం, ముదిగొండ, ఖమ్మం.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**కోండ్రు ఉదయ్ కుమార్,** ఉపాధ్యాయుడు,
ప్ర.ప్రా.పా. సబ్జీమండి-2, ఆసిఫ్‌నగర్-1, హైదరాబాద్.

**కోట వెంకటేశ్వర్లు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. తిరుమలాయపల్లి, రాయపర్తి, వరంగల్.

**ఊరడిగాళ్ళ బుగ్గమ్మ,** భాషోపాధ్యాయిని,
మం.ప.ప్రా.ఉ.పా. భీమారం, ఫరూఖ్‌నగర్,
మహబూబ్‌నగర్.

## చిత్రాలు

**శ్రీ కూరెళ్ల శ్రీనివాస్,**
ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు,
నల్లగొండ జిల్లా.

**బి. కిషోర్ కుమార్,**
ఉపాధ్యాయుడు, యు.పి.యస్., ఊట్కూర్,
నిడ్మనూరు (మం), నల్లగొండ జిల్లా.

**కూరెళ్ళ రాఘవాచారి,**
డ్రాయింగ్ టీచర్, జి.ప.ఉ.పా., నక్రేకల్,
నల్లగొండ జిల్లా.

**టి.వి.రామకిషన్,**
డ్రాయింగ్ టీచర్, జి.ప.ఉ.పా., దుద్దెడ,
మెదక్ జిల్లా.

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# పాఠ్యపుస్తక సమీక్ష మరియు అభివృద్ధి కమిటి సభ్యులు

## విశ్వవిద్యాలయ స్థాయి

**ఆచార్య రవ్వా శ్రీహరి,** పూర్వ ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

**ఆచార్య ఎన్. గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,** విశ్రాంత ఆచార్యుడు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**ఆచార్య ఎస్. వి. రామారావు,** విశ్రాంత ఆచార్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**డా॥ ఎన్. రజని,** తెలుగు విభాగాధిపతి, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్ జిల్లా.

## విద్యావేత్తలు, విషయనిపుణులు

**డా॥ చుక్కా రామయ్య,** విద్యావేత్త, హైదరాబాద్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల వరంగల్.

**డా॥ నందిని సిధారెడ్డి,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట, మెదక్ జిల్లా.

**డా॥ నలిమెల భాస్కర్,** విశ్రాంత ఉపన్యాసకుడు, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, కరీంనగర్ జిల్లా.

**డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చండూరు, నల్లగొండ జిల్లా.

**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. కళాశాల, హైదరాబాద్.

**శ్రీ వేణు సంకోజు,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ జిల్లా.

**శ్రీ సంగిశెట్టి శ్రీనివాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జోగిపేట, మెదక్ జిల్లా.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ ఎన్. ఉపేందర్ రెడ్డి,** సలహాదారు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ కె. కృష్ణమోహన్ రావు,** ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీమతి దీపిక,** ఉపన్యాసకురాలు, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ కె.రాజేందర్ రెడ్డి,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ తల్లావజ్ఝల మహేశ్‌బాబు,** ఉపన్యాసకుడు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, నిజామాబాద్ జిల్లా.

## క్షేత్ర స్థాయి

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**శ్రీ వి. చెన్నయ్య,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.

**శ్రీ వొజ్ఝల శరత్‌బాబు,** భాషోపాధ్యాయుడు, ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.

**శ్రీ అవుసుల భానుప్రకాశ్,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.

**శ్రీ కందాడై రంగరాజు,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పాఠశాల, రంగాపురం, రంగారెడ్డి జిల్లా.

**శ్రీ ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు, ప్ర.ఉ.పా., హిమాయత్‌నగర్, సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**శ్రీమతి పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని, భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల, జూబ్లిహిల్స్, హైదరాబాద్.



SCERT TELANGANA

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

## I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- పరిచితమైన కథలు, పాటలు, సంభాషణలు విని అర్థంచేసుకోగలగాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలగాలి.
- సూచనలు విని అర్థంచేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాలమధ్య ధ్వని భేదాలు గుర్తించగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- బొమ్మల ఆధారంగా మాట్లాడగలగాలి అనగా ఎవరున్నారు? ఏం జరుగుతున్నది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- గేయాలు, పాటలు రాగంతో భావంతో పాడగలగాలి.
- తెలిసిన కథలు సొంతమాటల్లో చెప్పగలగాలి.
- వర్ణమాల, గుణింతాల పదాలు, అక్షరాలను స్పష్టోచ్చారణతో పలకగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- గేయాలు, పాటలు వంటి వాటిలో వాక్యాలు గుర్తించగలగాలి.
- ఇచ్చిన అంశంలో కీలకపదాలు, వాటిలోని అక్షరాలు గుర్తించగలగాలి.
- పదాలలోని అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులలో గుర్తించగలగాలి.
- సరళపదాలు, గుణింత పదాలు, సరళమైన వాక్యాలు ధారాళంగా, తప్పులేకుండా చదువగలగాలి.
- చదువుతున్న పదాలలో లోపించిన అక్షరాలను గుర్తించి రాయగలగాలి. బొమ్మలతో పదాలు జతచేయగలగాలి.

## III. రాయడం.

- నేర్చుకున్న అక్షరాలు ఉపయోగించి సొంతంగా పదాలు రాయగలగాలి.
- వర్ణమాల ఆధారంగా సరళపదాలు రాయగలగాలి.
- గుణింత పదాలు రాయగలగాలి.
- బొమ్మల ఆధారంగా సరళ, గుణింత పదాలు, వాక్యాలు రాయగలగాలి.
- తప్పులేకుండా, అందంగా రాయగలగాలి.
- ఉక్తలేఖనం రాయగలగాలి.

## IV. సృజనాత్మకత.

- గేయాలు అభినయంతో పాడగలగాలి.
- బొమ్మలుగీసి, రంగులువేసి పదాలు రాయగలగాలి.
- అభినయగేయాలు పాడిగించగలగాలి.
- మట్టితో బొమ్మలు చేసి వాటి గురించి మాట్లాడగలగాలి.
- బొమ్మ ఆధారంగా కథను ఊహించి చెప్పగలగాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం | నేర్చుకోవాల్సినవి | మాసం | పుట |
|---|---|---|---|---|
| | సంసిద్ధత పాఠాలు | స్వేచ్ఛగా మాట్లాడడం | మార్చి | 2 |
| 1. | తబల | త, బ, ల | ఏప్రిల్ | 16 |
| 2. | కంజర | క, జ, ర, ం | జూన్ | 21 |
| 3. | ఆట | ఆ, ట | జూలై | 26 |
| 4. | ఉంగరం | ఉ, గ | ఆగష్టు | 32 |
| 5. | శనగ | శ, న | ఆగష్టు | 37 |
| 6. | అనప | అ, ప | ఆగష్టు | 42 |
| 7. | సవరం | స, వ | సెప్టెంబర్ | 47 |
| 8. | ఊడ | ఊ, డ | సెప్టెంబర్ | 52 |
| 9. | దండ | ద | అక్టోబర్ | 57 |
| 10. | ఈత | ఈ | అక్టోబర్ | 62 |
| 11. | మంచం | మ, చ | నవంబర్ | 67 |
| 12. | ఓడ | ఒ, ఓ, ఔ | నవంబర్ | 72 |
| 13. | కాకరకాయ | య, ా | నవంబర్ | 76 |
| 14. | గీతల అంగి | ి, ీ | డిసెంబర్ | 81 |
| 15. | మూకుడు | ు, ూ | డిసెంబర్ | 86 |
| 16. | ఇటుక | ఇ | డిసెంబర్ | 91 |
| 17. | ఎలుక - ఏనుగు | ఎ, ఏ, ఐ | జనవరి | 96 |
| 18. | తేనెటీగ | ె, ే | జనవరి | 101 |
| 19. | కొంగసోపతి | ొ, ో | జనవరి | 106 |
| 20. | మైదాకు | ై, ౌ | ఫిబ్రవరి | 112 |
| 21. | సింహం-జింక | ణ, ళ, హ | ఫిబ్రవరి | 117 |
| ★ | కావాలి - కావాలి | చదువు - ఆనందించు | | 122 |
| 22. | పాఠశాల | ఖ, ఛ, ఠ, ఢ | ఫిబ్రవరి | 123 |
| 23. | ఝషం | ఘ, ఝ, ఋ, ష, ృ | మార్చి | 128 |
| 24. | రథం | థ, ధ, ఫ, భ | మార్చి | 133 |
| ★ | చీమ - పడవ | చదువు - ఆనందించు | | 138 |
| 25. | పొడుపు కథలు | క్ష | మార్చి | 139 |


SCERT TELANGANA

## సంసిద్ధత పాఠం-1

# సహాయం

బొమ్మలు చూసి కథ చెప్పండి.








తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


Raja


Raja

# సంసిద్ధత పాఠం-2

## ఉపాయం

బొమ్మలు చూసి కథ చెప్పండి.





SCERT TELANGANA







SCERT TELANGANA




# పనిచేద్దాం






# ఆడుకుందాం




ఈతకొడుదాం




# బడికిపోదాం






కింది బొమ్మలు చూడండి. ఇంతకు ముందు బొమ్మల్లో ఇవి ఎక్కడ ఉన్నవో వెతకండి.


తబల



కంజర



ఆట


ఉంగరం


శనగ



అనప



సవరం


ఊడ


దండ



ఈత


మంచం


ఓడ

SCERT TELANGANA

ఈ బొమ్మల గురించి మాట్లాడండి.






































SCERT TELANGANA



# 1. తబల (త, బ, ల)



తకధినతోం – తకధినతోం
చప్పుడు చేసే తబల
తరికిటతోం తరికిటతోం
తాళం వేసే తబల
ధం ధం ధం ధం
ధం ధం అంటూ
దరువులు వేసే తబల

ఆటకు తబల
పాటకు తబల
దేవుని గుడిలో
భజనకు తబల

తకధినతోం తకధినతోం
చప్పుడు చేసే తబల

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠంలోని బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?

ఇ) మీకు తెలిసిన వాద్యాల పేర్లు చెప్పండి. మీకు ఏ వాద్యమంటే ఇష్టం?

ఈ) తబలను ఎప్పుడెప్పుడు వాయిస్తారు?

ఉ) కొన్ని వాద్యాల ధ్వనులను అనుకరణ (మిమిక్రి) చేయండి.



# II చదువండి



అ) గేయంలో కింది వాక్యాలు ఎక్కడ ఉన్నవో చూపండి. వాటికింద గీత గీయండి.

తకధినతోం - తకధినతోం

చప్పుడు చేసే తబల

తాళం వేసే తబల

ఆ) గేయంలో "తబల" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో "తబల" పదాన్ని గుర్తించి గీత గీయండి.

1) బాబు తబలతో వచ్చిండు.

2) బాబు తబల వాయించిండు.


3) తబల ధం ధం అని మోగింది.

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



తబల




ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలు చెప్పండి.

| త | బ | ల |
|---|---|---|
| 1 | 2 | 3 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 3 అక్షరాలు కలిపి చదువండి.

3, 1 అక్షరాలు కలిపి చదువండి.

1, 3 - 1, 3 అక్షరాలు కలిపి చదువండి.


3, 2 - 3, 2 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది బొమ్మల పేర్లు చెప్పండి. వీటి పేర్లలో త, బ, ల అక్షరాలలో ఏది ఎక్కువ సార్లు వస్తుందో చెప్పండి?
















SCERT TELANGANA

ఎ) త - బ - ల అక్షరాలతో వచ్చే పదాలు చదువండి. మరికొన్ని చెప్పండి.

తల

తలతల

తబల

లబలబ

లత

బలబల

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| త | ల |
| --- | --- |
| త | ల |
| త | ల |
| త | ల |

| త | బ | ల |
| --- | --- | --- |
| త | బ | ల |
| త | బ | ల |
| త | బ | ల |


SCERT TELANGANA

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

తల తబల లబలబ

## IV సృజనాత్మకత

కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 2. కంజర (క, జ, ర, ం)



జజ్జనకరి జనారే
కంజరనే బజారే
గజ్జెల కంజరతో
దరువులెన్నో వేయరే
కంజరనే కొట్టరే
పాటలెన్నో పాడరే
కంజరతో పాటలకు
ఆటలెన్నో ఆడరే
ఆటలతో పాటలతో
ఆనందం పొందరే

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠంలోని బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?



ఇ) పాటలంటే మీకిష్టమేనా? మీకు వచ్చిన పాట పాడండి.

ఈ) కంజరను మీరెప్పుడైనా చూశారా? దానితో ఏం చేస్తారో చెప్పండి.

ఉ) పాటలు పాడుకుంటూ ఆడే ఆటలు ఏమి ఉంటాయో చెప్పండి.

## II చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. జజ్జనకరి జనారే.
2. కంజరనే బజారే.
3. కంజరనే కొట్టరే.

ఆ) గేయంలోని "కంజర" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాలలో 'కంజర'ను గుర్తించండి. దాని కింద గీత గీయండి.

1. పిల్లలు కంజర నేర్చుకుంటున్నారు.
2. గాయకుడు కంజర వాయిస్తూ పాడుతున్నాడు.
3. కంజర పాటకు పిల్లలు నాట్యం చేస్తున్నారు.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



కంజర

కంజర

| | | |
|---|---|---|
| కం | జ | ర |

కం జ ర

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| కం | జ | ర |
| 1 | 2 | 3 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

3, 1 అక్షరాలు కలిపి చదువండి.

2, 3 అక్షరాలు కలిపి చదువండి.

2, 3 - 2, 3 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది అక్షరాలకు 'ం' చేర్చి చదువండి, రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | త | బ | ల | క | జ | ర |
| ఉదా: | తం | | | | | |

ఎ) కింది పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| తల | తబల | జలజల |
| లత | కంజర | లకలక |
| కల | బంజర | జరజర |
| కంత | జలజ | బరబర |



SCERT TELANGANA

ఏ) కింది బొమ్మలకు సరైన పదాలను జతపరచండి.



తబల



తల




కంజర

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| బం క | ర జ తం |
|---|---|



SCERT TELANGANA

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.


కలం తబల కంజర జలజల

ఇ) త, బ, ల, క, జ, ర, ం అక్షరాలతో వచ్చే కొత్త పదాలు రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత


కింది బొమ్మను చూడండి. గీయండి. పేరు రాయండి.



SCERT TELANGANA

# 3. ఆట (ఆ, ట)





ఏ ఆట నీకిష్టమే చెల్లెలా?
ఏ ఆట నీకిష్టమూ తమ్ముడా?

గురిపెట్టి కొట్టేటి
గోటీల ఆటనా?
గవ్వలతొ ఆడేటి
పచ్చీసు ఆటనా?
పెంకాసు ఏసేటి
తొక్కుడూ బిళ్లనా?
॥ ఏ ఆట ॥

గుండ్రంగ తిరిగేటి
బొంగరం ఆటనా?
కట్టెతో కొట్టేటి
చిర్రగోనె ఆటనా?
చేతులతొ చప్పట్ల
చెమ్మ చెక్క ఆటనా?
॥ ఏ ఆట ॥

అన్ని ఆటలు ఇష్టమే ఓ అక్క!
ఆటలన్నీ ఆడుదాం ఓ తమ్మి!

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. పిల్లలేం చేస్తున్నారో చెప్పండి.



ఇ) మీరు ఆడుకునే ఆటలు ఏవి? మీకు ఏ ఆట అంటే ఇష్టమో చెప్పండి.

ఈ) మీకు తెలిసిన ఒక ఆట ఎట్లా ఆడుతారో చెప్పండి.

## II చదువండి



అ) గేయంలో కింది వాక్యాలు గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. ఏ ఆట నీకిష్టమే చెల్లెలా?
2. బొంగరం ఆటనా?
3. అన్ని ఆటలు ఇష్టమే ఓ అక్క!

ఆ) గేయంలో 'ఆట' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాలలో 'ఆట' పదానికి '◯' చుట్టండి.

1. పిల్లలు క్రికెట్ ఆట ఆడుతున్నారు.
2. పాప తాడుతో ఆట ఆడుతున్నది.
3. రహీం బంతితో ఆట ఆడుతున్నాడు.





SCERT TELANGANA

ఈ) కింది బొమ్మ చూడండి. పదం చదువండి. అక్షరాలు చదువండి.



ఆట

ఆట

| ఆ | ట |
|---|---|

| ఆ | ట |
|---|---|

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి. అడిగిన అక్షరాలు చూడండి. చదువండి.

| త | బ | ల | కం | జ | ర | ఆ | ట |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |

7వ అక్షరం ఏమిటి? 1, 3 అక్షరాలు కలిపి చదువండి.

8వ అక్షరం ఏమిటి? 5, 1 అక్షరాలు కలిపి చదువండి.

1వ అక్షరం ఏమిటి? 4, 8, 4 అక్షరాలు కలిపి చదువండి.

3వ అక్షరం ఏమిటి? 5, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.


ఊ) కింది పదాలు చదువండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| తల | కరం | లత | కంత | జలజల | కటకట | జత | కంజర |
| బలం | తరం | ఆట | బకం | కరకర | లబలబ | తంట | తబల |

SCERT TELANGANA

ఎ) కింది బొమ్మను తగిన అక్షరంతో జతపరచండి.



















క

ల

జ

ట

బ

రం

ఆ

త

SCERT TELANGANA

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఆ ట | ల త ఆ ట |
|---|---|
| ఆ ట | ల త ఆ ట |
| ఆ ట | ల త ఆ ట |
| ఆ ట | ల త ఆ ట |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఆట    కంటకం    కటకట

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## IV సృజనాత్మకత



అ) గేయాన్ని పాడండి. పాడిగించండి.




చింత గింజలతో ఆడేటి

______________________

కండ్లకు గంతలు గట్టి

______________________


ఆ) కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA

# 4. ఉంగరం (ఉ, గ)





రంగు రంగుల ఉంగరం
రతనాల ఉంగరం
ఎములాడ జాతరలో
దొరికేటి ఉంగరం
జాతరలో మా తాత
కొనిచ్చిన ఉంగరం
మా దోస్తులందరికి
నచ్చినా ఉంగరం
చూపుడు వేలు మీద
చుక్కసుంటి ఉంగరం
ఎర్రెర్ర ఉంగరం
ఎములాడ ఉంగరం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఏమేం కనిపిస్తున్నవి? వాటి గురించి చెప్పండి.

ఇ) జాతరలో ఉంగరాలు కాకుండా ఇంకా ఏమేం దొరుకుతవి?

ఈ) చేతివేళ్ళకి ఉంగరాలు పెట్టుకుంటారు గదా! అట్లాగే మెడలో ఏ నగలు పెట్టుకుంటారు?



# II చదువండి

అ) కింది వాక్యాలు గేయంలో గుర్తించి వాటి కింద గీత గీయండి.

1. రంగు రంగుల ఉంగరం
2. నచ్చినా ఉంగరం
3. ఎర్రెర్ర ఉంగరం
4. ఎములాడ ఉంగరం

ఆ) గేయంలో "ఉంగరం" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో "ఉంగరం" పదానికి '◯' చుట్టండి.

1. పాప వేలికి ఉంగరం ఉన్నది.
2. పెండ్లికూతురు వేలికి ఉంగరం ఉన్నది.
3. పెట్టెలో ఉంగరం ఉన్నది.



SCERT TELANGANA

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఉంగరం

ఉంగరం

| ఉం | గ | రం |
|---|---|---|

ఉం గ రం

ఉ) కింది అక్షరాలు చదువండి.

| ల | త | ఉం | గ | రం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

3వ అక్షరం ఏమిటి?

4వ అక్షరం ఏమిటి?

5వ అక్షరం ఏమిటి?

2, 5 అక్షరాలు కలిపి చదువండి.

4, 5 అక్షరాలు కలిపి చదువండి.

2, 4, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది ఖాళీలలో అవసరమైన చోట రం, గం, జం చేర్చి రాయండి. ఆ పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| 1. త ______ | 5. బల ______ | 9. ______ గం |
| 2. క ______ | 6. తరం ______ | 10. ______ ప |
| 3. ఉంగ ______ | 7. గ ______ | 11. ______ ట |
| 4. తగ ______ | 8. ఉర ______ | 12. ______ గ |

ఎ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| బంక | గతం | రజతం | కటకట |
| గజం | గరం | ఉంగరం | గజగజ |
| తలం | ఆగం | బంజర | లబలబ |
| బలం | జరం | ఉరగం | గబగబ |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| గ | రం |
|---|---|
| గ | రం |
| గ | రం |
| గ | రం |
| గ | రం |

| ఉం | గ | రం |
|---|---|---|
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |

| ర | జ | తం |
|---|---|---|
| ర | జ | తం |
| ర | జ | తం |
| ర | జ | తం |
| ర | జ | తం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఉంగరం బలగం ఆటంకం

ఇ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.

గ — తం, రం, జం

జ — త, లగ, లజ

బ — లం, కం, లగం

ర — కం, జతం, జం

SCERT TELANGANA

ఈ) వాక్యాలలోని బొమ్మలపేర్లు చెప్పండి. గీతల మధ్య బొమ్మ పేరు అందంగా రాయండి.

1. తాత వేలికి  ఉంది.


తాత వేలికి ........................ ఉంది.

2. గుడి  మోగింది.

గుడి ........................ మోగింది.

3.  అనగా శిరస్సు.

........................ అనగా శిరస్సు.



ఉ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| త | బ | ల |
| కం | జ | ర |
| ఉం | గ | రం |

1. బకం
2. ........................
3. ........................
4. ........................
5. ........................
6. ........................
7. ........................
8. ........................
9. ........................
10. ........................

## IV సృజనాత్మకత




కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.



SCERT TELANGANA

# 5. శనగ (శ, న)



ముద్దు మాటలు పలికె ఓ రామచిలుకా
శనగ చేనుకు నువ్వు కావలికి పోతే
నీ చిలుక ముక్కుకు సత్తు వేయింత
గుజ్జారి కాళ్ళకు గజ్జెలేయింత
నువు పోయె తొవ్వల్ల శనగ పోయింత
శనగ తిని సెయికడుగ సెలమ తోడింత.

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. మాట్లాడండి.



ఇ) పాఠంలో రామచిలుక ఉన్నదిగదా! మీకు ఏ పక్షి అంటే ఇష్టం. ఎందుకు?

ఈ) చేలలో ఏ ఏ పంటలు పండిస్తారు?

ఉ) శనగలతో ఏం వండుతారు?

# II చదవండి



అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. నీ చిలుక ముక్కుకు సత్తు వేయింతు.
2. నువ్వు పోయె తొవ్వల్ల శనగ పోయింతు.
3. ముద్దు మాటలు, సెలమ, రామచిలుకా.

ఆ) గేయంలో 'శనగ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యంలోని 'శనగ' పదానికి '◯' చుట్టండి.



బండిపై శనగలు అమ్ముతున్నారు.



పిల్లలు శనగలు కొంటున్నారు.



పిల్లలు శనగలు తింటున్నారు.

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



శనగ

శనగ

| శ | న | గ |
|---|---|---|

| శ | న | గ |
|---|---|---|

ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలు చెప్పండి.

| శ | న | గ | క | రం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 5 అక్షరాలు కలిపి చదువండి.

2, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| శరం | రంగం | శనగ | గజగజ |
| శకం | శంకరం | ఆగటం | గబగబ |
| గజం | నరకం | శకటం | గలగల |
| జగం | తగరం | శతకం | గరగర |
| తరం | ఉంగరం | కరం | టకటక |
| జనం | గగనం | రంగ | లబలబ |
| రకం | గంగ | నకనక | జరజర |
| కలశం | నరం | నగరం | కటకట |
| నలత | గతం | శకలం | బలగం |

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| శ | న | గ |
|---|---|---|
| శ | న | గ |
| శ | న | గ |
| శ | న | గ |
| శ | న | గ |

| క | ల | శం |
|---|---|---|
| క | ల | శం |
| క | ల | శం |
| క | ల | శం |
| క | ల | శం |

| శ | త | కం |
|---|---|---|
| శ | త | కం |
| శ | త | కం |
| శ | త | కం |
| శ | త | కం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

శనగ నగరం శకటం

..........................................

..........................................

..........................................

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. పాప వేలికి  ఉన్నది.

పాప వేలికి .................... ఉన్నది.

2. నాకు  లు ఇష్టం.

నాకు .................... లు ఇష్టం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| క | ట | శ |
| ల | త | ఆ |
| ర | గ | బ |
| ం | న | జ |

1. ........................ 6. ........................
2. ........................ 7. ........................
3. ........................ 8. ........................
4. ........................ 9. ........................
5. ........................ 10. ........................


ఉ) కింది అక్షరాలకు చెందిన గడులలో తెలిసిన పదాలు రాయండి.

| శ | న | గ |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.



SCERT TELANGANA



# 6. అనప (అ, ప)



అన్న తెచ్చే అనపకాయ
అమ్మకు ఇచ్చే అనపకాయ
ఉడకబెట్టే అనపకాయ
అక్క ఒలిచే అనపకాయ
గుడాలు చేసె అనపకాయ
పచ్చికారం అనపకాయ
అందరు మెచ్చే అనపకాయ
ఆహా! ఓహో! అనపకాయ!



SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పొలం బొమ్మ చూడండి. ఎవరేం చేస్తున్నారో చెప్పండి.



ఇ) పొలంలో అనపకాయ గుడాలు చేస్తారని చెప్పారు కదా! ఇంకా వేటితో గుడాలు చేస్తారు?

ఈ) మీకు ఏ గుడాలంటే ఇష్టం? ఎందుకు?

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. కింద గీత గీయండి.

1. అక్క ఒలిచే అనపకాయ.
2. గుడాలు చేసె అనపకాయ.
3. అందరు మెచ్చే అనపకాయ.
4. అమ్మకు, పచ్చికారం, ఆహా!

ఆ) గేయంలో 'అనప' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో 'అనప' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. చేనులో అనపకాయలు తెంపుతున్నరు.
2. జలజ అనపకాయలు ఒలుస్తున్నది.
3. అమ్మ అనపగింజలతో గుడాలు చేస్తున్నది.

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించండి.



అనప

అనప

| అ | న | ప |
|---|---|---|
| అ | న | ప |

ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలను చెప్పండి.

| అ | న | ప | శ | క | టం |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

3, 6 అక్షరాలు కలిపి చదువండి.

1, 2, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 6 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| అలక | బలం | శరం | కపటం | శనగ |
| నటన | కనకం | పంజరం | శకటం | తబల |
| పలక | జనప | నగరం | కలశం | ఆన |
| తరక | రంపం | అనంతం | ఉంగరం | కంజర |

ఎ) కింది వరుస పదాలలో వేరుగా ఉన్న పదాలు గుర్తించండి. వాటిని పక్కగడులలో రాయండి.

1. అలక, అనప, అలక, అలక
2. ఉరగం, ఉరగం, ఉరగం, ఉంగరం
3. పంజరం, పంకజం, పంకజం, పంకజం
4. జలం, జపం, జలం, జలం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| అ | న | ప |
|---|---|---|
| అ | న | ప |
| అ | న | ప |
| అ | న | ప |
| అ | న | ప |

| అం | జ | నం |
|---|---|---|
| అం | జ | నం |
| అం | జ | నం |
| అం | జ | నం |
| అం | జ | నం |

| ప | క | ప | క |
|---|---|---|---|
| ప | క | ప | క |
| ప | క | ప | క |
| ప | క | ప | క |
| ప | క | ప | క |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

అంపకం అనపటం పలకటం

ఇ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.


అ — ర ________
అ — లక ________
అ — టక ________

శ — కలం ________
శ — తకం ________
శ — కటం ________

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మల పేర్లు రాయండి.






.......................... .......................... .......................... ..........................

.......................... .......................... .......................... ..........................

ఉ) అ ఆ ఉ క గ జ ట త న ప బ ర శ ం

ఈ అక్షరాలతో వచ్చే రెండు అక్షరాల పదాలు, మూడక్షరాల పదాలు, నాలుగక్షరాల పదాలు పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
| --- | --- | --- |
| | | |

## IV సృజనాత్మకత



అ) గేయాన్ని పొడిగించి చెప్పండి.

మామ తెచ్చే ______________________

______________________

అవ్వకు ఇచ్చే ______________________

______________________




SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



# 7. సవరం (స, వ)



నాయన ఇంటికి వచ్చిండు
పాపకు సవరం తెచ్చిండు
సవరం గూట్లో పెట్టిండు
సవరం అమ్మ చూసింది
గూట్లో సవరం తీసింది
చిట్టీ జడకు వేసింది
తమ్ముడు జడను చూసిండు
సవరం పట్టుక గుంజిండు
సవరం ఊడి పోయింది
ఫక్కున అక్క నవ్వింది.

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) సవరం ఎప్పుడెప్పుడు పెట్టుకుంటారు? ఎందుకు పెట్టుకుంటారు?

ఈ) సవరం వేసిన జడకు ఏమేం పెట్టుకుంటారు?



# II చదువండి

అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. పాపకు సవరం తెచ్చిండు.
2. గూట్లో సవరం తీసింది.
3. సవరం ఊడి పోయింది.
4. ఇంటికి, జడకు, చూసింది, గుంజిండు.

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'సవరం' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



అమ్మ పాపకు సవరంతో జడ వేస్తున్నది.



పాపకు సవరంతో వేసిన జడలో పూలు పెట్టింది.



పాప సవరం జడ ముచ్చటగా ఉన్నది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఇ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



సవరం

సవరం

స వ రం

స వ రం

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| స | వ | ర | ం | న |ప |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

3, 4, 6, 4 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| నస | వనం | వరస |
| బస | జనం | నలక |
| వస | నరం | సరసర |
| పస | వరం | నరకం |
| సంత | రసం | వసంతం |
| వంత | పనస | సంతకం |

SCERT TELANGANA

# III రాయండి

అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
|---|---|---|---|---|---|---|---|---|
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

సంజన పంజరం వలవల శనగ

.......................... .......................... .......................... ..........................

.......................... .......................... .......................... ..........................

ఇ) బొమ్మ చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  తో చెక్క మొద్దులు కోస్తున్నాడు.

.......................... తో చెక్క మొద్దులు కోస్తున్నాడు.

2. చేపలు  లో చిక్కాయి.

చేపలు .......................... లో చిక్కాయి.


SCERT TELANGANA

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| వ | జ | ల |
| అ | న | ర |
| ం | త | స |

1. అర
2. ........................
3. ........................
4. ........................
5. ........................
6. ........................

ఉ) కింది అక్షరాలనుపయోగించి జంట పదాలు రాయండి.




ఉదా: బరబర

........................ ........................ ........................

# IV సృజనాత్మకత




బొమ్మ చూడండి. బొమ్మలో ఎవరెవరున్నారు? వాళ్ళకు పేర్లు పెట్టండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి?



SCERT TELANGANA



# 8. ఊడ (ఊ, డ)



ఊడ పట్టి ఊగుదాం
కొమ్మలెక్కి దుంకుదాం
ఊడ పట్టి పాకుతూ
కొమ్మ మీద చేరుదాం
ఊడ నుంచి ఊడకు
కొమ్మ నుంచి కొమ్మకు
అందకుండ దుంకుదాం
కోతి కొమ్మ ఆడుదాం

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20




# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?

ఇ) ఊడలు పట్టుకొని ఊగుతుంటె మీకు ఏమి అనిపిస్తుంది?

ఈ) ఊడలలాగా ఇంకా వేటితో ఊగవచ్చు?



ఉ) గేయంలో పిల్లలు చెట్టుపై ఆడుకుంటున్నారు కదా! నీవు ఏమేం ఆటలు ఆడుతావు? నీకు ఏ ఆటంటే ఇష్టం?



# II చదువండి

**అ) గేయంలోని కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.**

1. ఊడ పట్టి పాకుతూ
2. కొమ్మ నుంచి కొమ్మకు
3. ఊడ పట్టి ఊగుదాం
4. దుంకుదాం, చేరుదాం, అందకుండ, ఆడుదాం

**ఆ) కింది వాక్యాల్లో 'ఊడ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.**

1. చెట్టుకు ఊడలు ఉన్నాయి.
2. ఊడల చెట్టు దగ్గరకి పిల్లలు పోయినారు.
3. పిల్లలంతా ఊడలు పట్టుకొని ఊగుతున్నారు.

SCERT TELANGANA

ఇ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఊడ

ఊడ

ఊ డ

ఊ డ

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఊ | డ | ల | ట | త | క |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 4 అక్షరాలు కలిపి చదువండి.

1, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3 అక్షరాలు కలిపి చదువండి.

5, 2, 6 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలకు 'టం' చేర్చి చదువండి. రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఊగ | ______ | నడప | ______ |
| ఆడ | ______ | కలప | ______ |
| తరగ | ______ | కరవ | ______ |
| పలక | ______ | కడగ | ______ |

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఊ | డ |
|---|---|
| ఊ | డ |
| ఊ | డ |
| ఊ | డ |
| ఊ | డ |

| ఆ | డ | టం |
|---|---|---|
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |


| ఉ | ర | వ | టం |
|---|---|---|---|
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఊక ........ వడ ........ ఊట ........ పనస

తగరం ........ తడక ........ కంజర ........ డబడబ

ఇ) కింది బొమ్మలకు తగిన పదాలు రాయండి.







SCERT TELANGANA

ఈ) కింది పదాలు చదువండి. వాటిని కింది అక్షరాలకు చెందిన గడులలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| కల | వల | పలక | పడవ |
| వడ | బండ | తబల | తల |
| అరక | బలపం | కలప | తడక |

| ల | క | డ |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత



చుక్కలు కలుపుతూ బొమ్మ గీయండి. రంగులు వేయండి. బొమ్మ పేరు రాయండి.



______________________


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



# 9. దండ (ద)




తీరొక్క పూలను తెంపుకొచ్చిన
సూదీ దారం తోటి దండ గుచ్చిన
చేమంతుల దండ అమ్మకిచ్చిన
కనకాంబరం దండ అక్కకిచ్చిన
లిల్లిపూల దండ చెల్లెకిచ్చిన
పొన్నపూల దండ పాపకిచ్చిన
సన్నజాజి దండ వదినెకిచ్చిన
గులాబీల దండ గుడిల ఇచ్చిన
ఇంటి దర్వాజకు బంతిపూదండ
నా చిట్టి జడకేమొ సిరిమల్లెదండ

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయం చేయండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.



ఇ) ఏ ఏ పూల దండలను ఎవరెవరికిచ్చారు?

ఈ) నీకు ఏ పూలంటే ఇష్టం? ఎందుకిష్టం?

ఉ) పూలదండలు ఎప్పుడెప్పుడు ఉపయోగిస్తారు? ఎవరెవరికి వేస్తారు?

# II చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. చేమంతుల దండ అమ్మకిచ్చిన
2. పొన్నపూల దండ పాపకిచ్చిన
3. ఇంటి దర్వాజకు బంతిపూదండ
4. పొన్నపూల, గులాబీల, సన్నజాజి, సిరిమల్లె

ఆ) గేయంలో 'దండ' అన్న పదానికి ☐ గీయండి.

ఇ) కింది వాక్యాల్లో 'దండ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. పాప పూలను దండగా గుచ్చింది.
2. పాప గుడికి దండ తెచ్చింది.
3. పూజారి దేవుడికి దండ వేశాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



గద

గద

| | |
|---|---|
| గ | ద |

| | |
|---|---|
| గ | ద |

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| | | | | |
|---|---|---|---|---|
| గ | ద | వ | డ | ం |
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

2, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 5, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 4 అక్షరాలు కలిపి చదువండి.

3, 5, 2 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు, వాక్యాలు చదువండి. 'ద' అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| గద | వంద | దవనం | దవడ |
| గడ | కంద | వందనం | దడదడ |
| జడ | దండ | నందనం | గబగబ |
| దడ | దంతం | చందనం | గడగడ |
| వడ | గండం | కదనం | దబదబ |

ఆ పలక జలజ పలక.


ఆ దండ వసంత దండ.

ఆ బలపం వనజ బలపం.

ఆ గంప లత గంప.

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| దం | డం |
|---|---|
| దం | డం |
| దం | డం |
| దం | డం |
| దం | డం |

| దం | తం |
|---|---|
| దం | తం |
| దం | తం |
| దం | తం |
| దం | తం |

| వం | ద | నం |
|---|---|---|
| వం | ద | నం |
| వం | ద | నం |
| వం | ద | నం |
| వం | ద | నం |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

దవడ వరద గరక వదనం వంకర

.................... .................... .................... .................... ....................

.................... .................... .................... .................... ....................

.................... .................... .................... .................... ....................

.................... .................... .................... .................... ....................

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. దేవుని మెడలో  వేద్దాం.

   దేవుని మెడలో .................... వేద్దాం.

2. భీముని చేతిలో  ఉన్నది.

   భీముని చేతిలో .................... ఉన్నది.

3. ఏనుగు  తెల్లన.

   ఏనుగు .................... తెల్లన

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| బ | ర | శ | న |
| స | జ | ప | గ |
| ఉ | అ | త | డ |

1. ......శనగ......
2. ..............................
3. ..............................
4. ..............................
5. ..............................
6. ..............................

ఉ) కింది పదాలలో మొదటి అక్షరం తొలగించగా ఏర్పడే కొత్త పదాలు పక్కన రాయండి. చదువండి.

1. తగరం – ________
2. సవరం – ________
3. పవనం – ________
5. సరసం – ________
6. శనగ – ________
7. దవడ – ________

## IV సృజనాత్మకత


కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 10. ఈత (ఈ)



చెరువుకు పోదాం చెలో చెలో
ఈతలు కొడదాం చెలో చెలో
ఈత కొడుతూ పోటీ పడుతూ
చేపలమవుదాం చెలో చెలో

ఈతకు పోదాం చెలో చెలో
చేపలమవుదాం చెలో చెలో
చేపల్లాగ ఈత కొడుతూ
మట్టిని తెద్దాం చెలో చెలో

ఈతకు పోదాం చెలో చెలో
మట్టిని తెద్దాం చెలో చెలో
బంక మట్టితో బొమ్మలు చేసి
ఆటలాడుదాం చెలో చెలో
చెలో చెలో... చెలో చెలో

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) గేయంలో పిల్లలు ఏమేం చేద్దామని చెపుతున్నారు?

ఈ) గేయంలో పిల్లలు బంకమట్టితో బొమ్మలు చేస్తాం అని చెప్పారు గదా! మీరైతే మట్టితో ఏమేం బొమ్మలు చేస్తారు?



# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఈత కొడుతూ పోటీపడుతూ
2. చేపల్లాగా ఈత కొడుతూ
3. ఈతకు పోదాం చెలో చెలో
4. ఈతలు, మట్టిని, బొమ్మలు, చెరువుకు

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'ఈత' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



ఈత పోటీ జరిగింది.



రవి ఈత కొట్టాడు.



ఈత పోటీలో రవికి బహుమతి వచ్చింది.



SCERT TELANGANA

ఇ) కింది బొమ్మచూడండి. పదాన్ని చదవండి. అక్షరాలు చదవండి.



ఈక

ఈక

| | |
|---|---|
| ఈ | క |

| | |
|---|---|
| ఈ | క |

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| ఈ | గ | క | త | ల |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 2 అక్షరాలు కలిపి చదవండి.

1, 3 అక్షరాలు కలిపి చదవండి.

1, 4 అక్షరాలు కలిపి చదవండి.

1, 5 అక్షరాలు కలిపి చదవండి.

ఉ) కింది బొమ్మలకు తగిన పదానికి ‘ ◯ ’ చుట్టండి.

1.  ఈల, ఈత, ఈగ

2.  ఈల, ఈగ, ఈక

3.  ఈగ, ఈత, ఈక

4.  ఈత, ఈల, ఈక

ఊ) కింది పదాలు చదవండి. ‘ఈ’ అక్షరానికి ‘ ◯ ’ చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ఈగ | ఈత | లత ఈల | ఈగడం |
| ఈల | ఈగ తల | గజ ఈత | ఈడ |
| ఈక | ఈదడం | ఈవల | ఈదర |





SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఈ | ల |
|---|---|
| ఈ | ల |
| ఈ | ల |
| ఈ | ల |
| ఈ | ల |

| ఈ | క |
|---|---|
| ఈ | క |
| ఈ | క |
| ఈ | క |
| ఈ | క |

| ఈ | గ | త | ల |
|---|---|---|---|
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

ఈత ఈదడం ........................................ లత ఈల ........................................

........................................ ........................................

........................................ ........................................

........................................ ........................................

........................................ ........................................

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. ఈ  ఎగురుతున్నది.

ఈ ........................ ఎగురుతున్నది.

2. ఈ  నెమలి ఈక.

ఈ ........................ నెమలి ఈక.

SCERT TELANGANA

3. రాజు  ను ఊదాడు.

రాజు .......................... ను ఊదాడు.

4. చెరువులో శీను  కొడుతున్నాడు.

చెరువులో శీను .......................... కొడుతున్నాడు.

ఈ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| వ | ఈ | ప | క | ఉ | త | న | గ |
| డ | ం | జ | ల | శ | స | బ | అ |

ఈగ .......................... ..........................

.......................... .......................... ..........................


.......................... .......................... ..........................

.......................... .......................... ..........................


## IV సృజనాత్మకత




కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 11. మంచం (మ, చ)



తాతా కొన్నడు కొత్తా మంచం
నాయన తెచ్చే నవారు మంచం
అమ్మకేమో అల్లిన మంచం
అన్నకు ఇచ్చే నులకా మంచం
అక్క మెచ్చెను పట్టె మంచం
నాకు నచ్చిన పొట్టి మంచం
గట్టి మంచమని ఎగిరితె కొంచెం
పట్టున విరిగెను పొట్టి మంచం

SCERT TELANGANA